# ❋ పెళ్ళి! ❋

'ప్రయివేటుగా బి. ఏ. వరకు చదివాను. ఆర్థికంగా వెనుకబడిన ఓ కుటుంబసభ్యుడ్ని నేను.'

'ప్లీజ్, ఏ పనిమీద వచ్చారో సూటిగా చెప్పండి...' కల్పించుకొని అడగింది వనిత. వనిత ఆ ప్రయివేటు కంపెనీలో ఓ సెక్షన్ ఆఫీసర్!

'చెప్తాను ఇది నా చేతివ్రాత...' అంటూ ఓ కాగితాన్ని మడితవిప్పి, వనిత ముందు వుంచాడు అమృతం. వెంటనే చెప్పాడు: 'మీరు, ఎవరితోనో నిన్న 'డియరెస్టు థియేటర్' వద్ద, 'నాకో అందమైన చేతివ్రాతగల వ్యక్తి కావాలి, చూసిపెట్టండి' అన్న మీ...'

'ఓ. రవిశ్రీగారు పంపించారా మిమ్మల్ని? ఇంతకీ నా క్కావలసినవ్యక్తి 'స్త్రీ' ఐవుండా...'

'రవిశ్రీగా రెవరూ నన్ను పంపించలేదు. మీ 'ఆ' సంభాషణ నాచెవినపడి, ఆశతో మీకై వెతుక్కుంటూవచ్చాను. అంతే. మీ క్కావలసిన వ్యక్తి దొరికేవంతవరకైనా, నాకా అవకాశం ఇవ్వండి. ప్లీజ్'. చకచకా మాట్లాడేడు అమృతం, వనితకు అడ్డుతగిలి.

*　　*　　*

వనిత తెలుగులో నవలలు వ్రాస్తుంటుంది విరివిగా. ఆమె చేతివ్రాత 'బాగోద'న్నది అప్రస్తుతంగా భావిస్తే, ఆమెకు 'ఫెయిర్ కాపీ' వ్రాసే టైం, ఓపిక 'లేద'న్నది కచ్చితమైన నిజం అంచేతనే, తనోవ్యక్తిని 'అందుకై' వాడుకోదలచింది—

తలవని తలంపుగా, అమృతం 'అందుకై' రావడం; మొదట అయిష్టతను వ్యక్తపరచినా, చివరికి, అతని 'గతి'కి జాలిచూపి, అతన్నే 'అందుకై' నియమించింది వనిత, నెలకు 200 లకు!

వనిత, అమృతం ప్రేమికులైనప్పటికి, అమృతం సర్వీస్‌కు ఏడాది నిండింది! అమృతంలోని నేర్పు, ఓర్పు, మాటతీరు, వనిత మనసును అతనివేపుకు లాక్కున్నాయి—ఇది 'ఆమె' వేపునించి వినిపించే 'కథనం'!

*　　*　　*

వనిత పెద్దల అసమ్మతి ఎలా వున్నా, దాన్ని ఆమెభావాలు ప్రక్కకు నెట్టేశాయి. (ఆమె 'రచయిత్రి' కనుక కావచ్చు)—సో, వనిత అన్నయ్య, శ్రీకాంత్, అమృతంను కల్సి, 'ముహూర్తా'లకు మాట్లాడేదు అప్పుడే వాళ్ళిద్దరిమధ్య కొంత 'వాదన' చోటు చేసుకుంది.

'అయితే మీ చెల్లాయ్ సుశీలను నేను పెళ్ళికోకపోతే, మా చెల్లాయ్, వనితను మీరు పెళ్ళి చేసుకోరన్నమాట! ప్రేమకు ఇలాంటి లింకులు తగునా?' కాస్త గట్టిగానే అన్నాడు శ్రీకాంత్.

'ఉఁ'—మొదటసారిగా జవాబు ఇచ్చి, పిమ్మట చెప్పాడు అమృతం: 'యాదృచ్ఛికంగా ఐనా, నా అదృష్టంగా భావించి వనిత కోరికను గ్రహించినవాడినై ఆమె చెంత చేరి, ఎంతో ప్రయత్నంతో ఆమెను నావేపుకు లాక్కని...'

'ఆపండి. ఎందుకు ఇదంతా?!' అడ్డుతగిలాడు శ్రీకాంత్.

సూటిగా చెప్పాడు అమృతం: 'వరకట్న సమస్యకు బెదిరి...'

—బి. వి. డి.


TRADE MARK PANJU TEX

మన్నికకు, ఆహ్లాదానికి....

పంజు టెక్స్‌వారి

♦ మాస్టర్ ♦ ఫాంటెక్స్

ఫైన్ బనియన్లనే వాడండి.

ఆంధ్రా మరియు, ఒరిస్సా ఏజెంట్లు:—

దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం 84, విశాఖపట్నం-4,